తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 2 జులై 2024
పేజీలు : 08



- సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ 'టౌన్‌ప్లానింగ్' చేతివాటం
- ప్రజలకు కనిపించని అధికారులు.. విజిటింగ్ అవర్స్‌లో మీటింగులు
- మధ్యాహ్నం 12 గంటలైనా విధుల్లోకి రాని వైనం

# ఇచ్చుకోండి... కట్టుకోండి!!

## కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో అక్రమ కట్టడాల సందడే సందడి





*దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న మాట ఒకప్పటిది. దేవుడు వరమిస్తాడు, పూజారి కరుణిస్తాడు.. ఇదిప్పటి మాట..!! కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో జరిగే తతంగాలే ఇందుకు తార్కాణాలు కాగా.. పూజారుల్లాంటి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు కనిపించకపోవడమే ఇక్కడ విడ్డూరం. అయితేనేం.. అనుమతులూ.. అక్రమాలూ.. వాటికి కాపలాదారులు కూడా వాళ్లే కావడం మరీ విడ్డూరం..!!*

**కూకట్‌పల్లి (జనంసాక్షి) :**
కూకట్‌పల్లి జిహెచ్ఎంసి అధికారులకు సిబ్బందికి సమయపాలన లేదు.. విధి నిర్వహణ గాలికొదిలేస్తున్నట్టు సర్వత్రా కోడై కూస్తోంది. అక్రమాలకు వత్తాసు పలికి చేతులు నింపుకోవడమే పనిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. మధ్యాహ్నం 12 అయినా ప్రజలకు అందుబాటులో ఉండనివారు.. కనీసం భోజన సమయానికైనా ఉంటారా అంటే డౌటే. విజిటింగ్ అవర్స్‌లో మీటింగులు పెడుతున్న కొందరు... ఇదే సాకుగా కాలం వెళ్లదీస్తుండటం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రతిరోజూ 3 నుంచి 5 గంటల వరకు విజిటింగ్ అవర్స్ ఎందుకు ఉంటుందో వారికే తెలియాలి. సమస్యలు పరిష్కారం కావాలంటే చెప్పులరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయాల్లో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయంటే సుపరిపాలన అందుతుందో లేదో సీఎం గారు దృష్టిసారిస్తేనే తేలుతుందని ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు**
అక్రమ నిర్మాణలపై ఎన్ని ఫిర్యాదులొచ్చినా అవి



➢ మిగతా 3లో..

నమస్కారం...
కేబీసీ కౌన్‌బనేగా కరోడ్‌పతి కొత్త స్కీమ్‌ను ప్రారంభిస్తోంది.
ప్రతి 35 సెల్ నంబర్లలో పది నంబర్లను లాటరీ ద్వారా ఎంపిక చేస్తుంది. అందులో నుంచి ఒక నంబర్‌ను ఎంపిక చేస్తాం. ఆ నంబర్ గల వారికి కోటి రూపాయలను బహుమతిగా ఇస్తాం. అందుకు ఇప్పటి నుంచే త్వరపడండి. ఆ కోటీశ్వరుడు మీరే అవ్వండి...

వాట్సాప్‌లు, ఫేస్‌బుక్‌ల్లో ప్రస్తుతం హల్‌చల్ చేస్తున్న వాయిస్ మెసేజ్ ఇది. సైబర్ నేరగాళ్లు గురి చూసి మనకు విసురుతున్న వలల్లో ఇది ఒకటి.




# సైబర్ వల

స్పందిస్తే విలవిల

- సర్వం కోల్పోయిన తరువాతే గుర్తిస్తున్న బాధితులు
- మోసపోతున్నవారిలో విద్యావంతులే అధికం

సైబర్ నేరగాళ్లు గురి చూసి వలలు విసురుతున్నారు. ఏ బలహీన క్షణాల్లోనో ఆ వలలో పడిన వాళ్లు బయటపడలేక గిలగిలా తన్నుకుంటున్నారు. పోలీసులకు చిక్కకుండా నేరస్థులు, చెబితే ఎక్కడ పరువు పోతుందోనని బాధితులు.. ఇంటర్‌నెట్ మాటున క్రైం గేమ్ సాగుతూనే ఉంది. రకరకాల క్విజ్‌లు, వాట్సాప్‌ల్లో అమ్మాయిల పేర్లతో ఫోన్‌నంబర్లు, ఫేస్‌బుక్‌ల్లో అందమైన అమ్మాయిల ఫొటోలతో పోస్టింగ్‌లు.. ఇవన్నీ ఈ 'గేమ్'లో భాగమే. దీని వెనుక నేర స్వభావాన్ని గుర్తించకుండా స్పందిస్తే సర్వస్వం కోల్పోవాల్సిందే.

3 లో

### అధిక లాభాలకు ఆశపడితే
# ఉన్న డబ్బులు స్వాహా

- తెలియని నెంబర్లనుండి వచ్చే ఎస్ఎంఎస్ మరియు వాట్స్అప్ లింకులను క్లిక్ చేయవద్దు

## పట్టణ సిఐ సంతోష్ కుమార్





**తాండూరు జులై 1(జనంసాక్షి) :**
అధిక లాభాల కోసం ఆశపడితే ఉన్న డబ్బులు కాస్త స్వాహా అయిన సంఘటన తాండూర్ పట్టణంలో గత నెల మార్చి 6న చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పట్టణ సిఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్

➢ మిగతా 3లో..

# మరిచిపోని మధురజ్ఞాపకాలే పోటోలు





## లిటిల్ చిత్ర స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తాండూరు జులై 1(జనంసాక్షి) :**
ఎన్నిరోజులైనా మరిచిపోని మదురజ్ఞాపకాలే పోటోలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణం శివాజీ చౌక్ సమీపంలో నూతనంగా లిటిల్ చిత్ర స్టూడియో ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై లిటిల్ స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో పోటోలకు అత్యంత ప్రదాన్యత నెలకొందన్నారు. అన్ని శుభకార్యాలలో పోటోలకు మోదటి ప్రదాన్యత నిస్తూన్నారు. అదేకోనంలో లిటిల్ చిత్ర స్టూడియో ఏర్పాటు చేయడం అబినందనియ మన్నారు. లిటిల్ స్టూడియో నిర్వాహకులకు అర్థిక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై లిటిల్ స్టూడియోను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు. యువత స్వయం ఉపాధి నిర్ణయం అబినందనియమ న్నారు. నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ ,పట్టణ అద్యక్షులు అబిబ్ లాల,నాయకులు సాయి పూర్ నర్సింలు, ఊదండపూర్ మాజీ సర్పంచ్ కేశవరావు ,లిటిల్ చిత్ర స్టూడియో కుటుంబ సభ్యులు ప్రభావతి. కోర్వర్. ప్రభు దేవ్ కుమార్ సాయిబిల్వేష్, బసవ కుమార్. కళ్యాణి. స్కంద కృష్ణ, అశోక్ కుమార్, తదితరులు ఉన్నారు.



## భూబాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటాం

**కోడంగల్ జులై 01 (జనం సాక్షి) :** కోడంగల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మెడికల్ కాళాశాల మరియు వెటర్నరీ కళాశాల నెలకొల్పేందుకు భూముల సేకరణ విషయంలో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ డిఓ శ్రీనివాస్ రావు,కాడ అధికారి వెంకట్ రెడ్డి రైతులతో మాట్లాడారు. పరిశ్రమలు నెలకొల్పడానికి ఏ రైతు దగ్గర అయితే భూములు సేకరిస్తున్నామో ఆ భూమి రైతులకు ఎకరానికి 10 లక్షల రూపాయలు, ఆ రైతు కుటుంబంలో అర్హతకు తగిన ఉద్యోగం, వంద గజముల లేఅవుట్ ప్లాటు మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. భూసేకరణ విషయంలో రైతులకు నష్టం జరగకుండా పైవిధంగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇనిస్పెక్టర్ శృతి, సర్వేయర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ



**దోమ జులై 1(జనం సాక్షి) :** అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్నట్లు అందులో భాగంగానే ఖమ్మం నాచారం గ్రామంలో కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి యాదయ్య, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బోయిని శ్రీశైలం, గ్రామస్తులు బోయిని నర్సింలు, రాపోల్ కృష్ణయ్య, అక్కలి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ బోయిని అనిత, అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

**దౌల్తాబాద్ జులై, 2 (జనం సాక్షి) :**



మండలంలోని చెల్లాపూర్ గ్రామం లో సిసి రోడ్డు పై మురుగు కావాలువలు లేకపోవడం తో సిసి రోడ్డు మురుగు నీరు ప్రవహిస్తుందని గ్రామస్తులు అన్నారు. ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్ని సార్లుచెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. వర్షా కాలంలో రాత్రివేళ బయటికి వెళ్లాలంటే చాలా భయంకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, జులై 01(జనం సాక్షి) :**
యాచారం మండలం మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 1990-1991 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి నీ, విద్యార్థులు హైదరాబాద్ కర్మన్ గట్ ఎక్స్ రోడ్ లోని సింధూర కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా ముప్పై మూడేండ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు . ఆనాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థులు ఎండి ఖాజ,హెడ్ కానిస్టేబుల్ డేరంగుల జంగయ్య, మాజీ జడ్పీటీసీ రామచంద్ర య్య, గౌరారం వెంకటరెడ్డి, లింగారెడ్డి, శ్రీను, లక్ష్మారెడ్డి, మల్లేష్, భాస్కర్, జంగయ్య,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్రోహి సబితమ్మ దిష్టి బొమ్మ దహనం

**మహేశ్వరం, జూలై 1(జనం సాక్షి) :**
మహేశ్వరం నియోజకవర్గం కొత్త పెట్ చౌరస్తాలో ఆర్కెపురం, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు బిఆర్ఎస్ పార్టీ భీ ఫామ్పై గెలిచిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలోకి రాబోతున్నారనే సమాచారం రావడంతో సభితా ఇంద్రా రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావద్దు అని సభితా ఇంద్రా రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తర్వాత 2018 వ సంవత్సరంలో రెండవ సారి జరిగిన శాసన సభ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ప్రధాన ప్రతిపక్ష పాత్రను తెలంగాణ సమాజం కట్టబెట్టిందన్నారు.. అధికార పార్టీ చేసే ఆగడాలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ పక్ష నేతగా బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన వర్గాల జనహృదయనేత లిమల్లు భట్టి విక్రమార్కలిని నియమించారని . అది జీర్ణించుకోలేని సభిత ఇంద్రా రెడ్డి ఆనాడు సిఎల్పీ ని టిఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడంలో ప్రముఖమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు , ఒకే దఫా లో 12 మంది శాసనసభ సభ్యులు పార్టీ ఫిరాయించడానికి సబి తా ఇంద్రారెడ్డి ముఖ్య కారణమయ్యారు. వారిని కాంగ్రెస్ పార్టీ ఒక మామూలు గృహిణి నుండి అత్యున్నస్థాయికి తీసుకెళ్లిందని అన్నారు, రెండు పర్యాయాలుగా మంత్రిని చేసింది. గనుల శాఖ మంత్రిగా, హెూం శాఖ మంత్రిగా అవకాశాన్ని కల్పించారు. అలాగే గనుల శాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడిందని కోర్టు కేసులు ఉన్నా కానీ పెద్ద మనసుతో 2018లో మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించుకున్నారునీ తను కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తల్లి పాలు తాగి తల్లి రొమ్ముపై, ఎదలపై తన్నిపోయిన నీచమైన చరిత్ర తనదని, అధికార దాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరి అక్కడ మంత్రి అయ్యి తన అధికార దర్పణం తో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను



నానా ఇబ్బందులకు గురిచేసి అడుగడుగునా అణచవేతకు గురిచేసి పోలీస్ స్టేషనులకు, జైలుపాలు చేసిన ఘనమైన చరిత్ర తనకున్నదని తెలిపారు . నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని చెప్పి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి నానా రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు, వీరిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి రాజకీయ వ్యభిచారులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే ఈరోజు వచ్చిన మళ్లీ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉంటే మళ్ళీ గతంలో చేసినట్లుగానే పునరావితం చేస్తారని అధిష్టానం నాయకులు గుర్తించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బండి మధు సూధన్ రావ్, చిలుక ఉపేందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ గౌడ్లి, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, తలాటి రమేష్ నేత, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లినానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, దుబ్బాక శేఖర్, అక్బర్, గోధా కళ్యాణ్ యాదవ్, నాభీ, పాషా, అల్లావుద్దీన్ పటేల్, ముప్పిడి లింగ స్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, రంజిత్, మహిళా నాయకురాలు లిరేణుక, శ్వేత, రాజు నాయక్, రంజిత్, సమ్మద్, కిషోర్ కుమార్, రామా, సంతోషి, సిరిశీ, కనుగుల సత్తి, సంతోష్, శ్రీనాథ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, నరసింహ, యాదయ్య, సాయి కిరణ్, శివ, అరుణ్, శివ ప్రసాద్, గోర్ల మహేష్, విప్లవ్, వసుదేవుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చేది అమ్మ అయితే ప్రాణం పోసేది డాక్టరే

### శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి

**కుత్బుల్లాపూర్ జూలై 1 (జనం సాక్షి) :**
బిడ్డకు జన్మనిచ్చేది అమ్మయితే ఆ బిడ్డకు ప్రాణం పోసేది డాక్టర్ అని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ లోని కెఎన్ఆర్ కాలనీలో గల శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ లో ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి రమేష్, డాక్టర్ అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ దీప్తి పాల్గొని హాస్పిటల్ లోని డాక్టర్స్ కు,సిబ్బందికి మెమెంటల్ అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాప్ లో అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో ఏ వ్యక్తి కైనా ఉత్తమ చికిత్సను అందించి పేషంట్ ను కాపాడటంలో డాక్టర్లు ఎప్పుడు ముందుంటారని అన్నారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి రోగి ప్రాణాలను కాపాడాలన్నదే వైద్యుల లక్ష్యంమన్నారు. వైద్యమనేది ఒక వ్యాపారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యంగా భావించి వైద్య వృత్తిలో కొనసాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు, ఆసుపత్రిసిబ్బంది, పాల్గొన్నారు.

# ఇచ్చుకోండి.. కట్టుకోండి..!!

చెత్తబుట్టలో వేయడమే తప్ప పరిష్కరించిన దాఖలాల్లేవు. స్టిల్ ప్లేస్ టు అనుమతులు ఇచ్చి మీకు నచ్చినన్ని అంతస్తులు కట్టుకోండి, ఫిర్యాదులు వస్తే చూసుకుంటామంటూ అక్రమ నిర్మాణాలకు కాపలాదారులుగా వ్యవహరిస్తున్నట్టు ఏసీపీ మల్లేశ్వర్, టిపిఎస్ మహేందర్‌లపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం వీరి హాయంలోనే భారీ అక్రమ నిర్మాణాలు జరిగాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. బాలాజీ నగర్ కెపిహెచ్‌బి డివిజన్‌లో ప్లాట్ నెం 717, 718, 769, 213, 99, 66 ఇలా చెప్పుకుంటూపోతే వందల అక్రమ నిర్మాణాలున్నాయి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో భారీగా గండికొడుతూ పబ్బం గడుపుకుంటున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. వందలాది నిర్మాణాలపై విజిలెన్స్ దృష్టిపెడితే అసలు విషయాలు తేలుతాయని పలువురు భావిస్తున్నారు.

కూల్చివేతలా.. నోటీసులా..?

ఫిర్యాదులొచ్చినా చర్యల్లేకపోగా.. ముడుపులు వస్తే మాత్రం సరి. లేదంటే అక్రమ కట్టడాలపై కన్నెర్రజేస్తారు. తూతూమంత్రంగానైనా కూల్చివేతలు చేపడుతూ లక్షల్లో దండుకుంటున్నారు పలువురు అధికారులు. ఎటుచూసినా నాలుగు ఫీట్లు కూల్చిన ఫోటోలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని కూల్చేసామంటూ ప్రకటిస్తున్నారు. అనుమతులకు మించి అంతస్తులు వేస్తున్నప్పుడు చలనం రాదుగానీ.. నిర్మాణం పూర్తవుతున్న సమయంలో దాడులకు దిగుతుండటం టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం విధిగా కనిపిస్తోంది. బాలాజీనగర్, కేపీహెచ్‌బీ, మూసాపేట్, అల్లాపూర్ డివిజన్‌లో వందలాది అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. పూర్తికావొస్తున్న సమయంలో హడావుడి చేసి మొదటి నోటీసులు, రెండో నోటీసు పేరిట కాలయాపన చేయడం దేనికో పెరిమాళ్లకే తెలియాలి. ఇక్కడ టౌన్‌ప్లానింగ్ పనితీరు చూసి స్థానికులు ముక్కున వేలేసుకోవడం విశేషం.

# సైబర్ వల



- ఆశతో స్పందిస్తే విలవిల
- ఇంటర్నెట్ వేదికగా చెలరేగుతున్న సైబర్ నేరస్థులు
- సర్వం కోల్పోయిన తరువాతే గుర్తిస్తున్న బాధితులు

**హైదరాబాద్ జులై 1 (జనంసాక్షి) :**

● ఇబ్రహీంపట్నానికి చెందిన శాస్త్రవేత్త ఇంద్రజ ఇంటి పనిలో బిజీబిజీగా ఉండగా ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఎవరో తెలియదు కానీ బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నానని చెప్పాడు. ఆమె పేరు, భర్త పేరు, అకౌంట్ నంబర్ అన్నీ చకచక చెప్పేశాడు. అతడు అడిగిన ప్రతి ప్రశ్నకు అవునని సమాధానం చెప్పిందామె! మాట్లాడిన వ్యక్తి పదహారు అంకెల నంబర్ చెప్పి, దాన్ని మూడంకెల నంబర్‌కు మెసేజ్ చేయమన్నాడు. కట్ చేస్తే ఈ కాల్ తర్వాత మరో ఫోన్ కాల్ ఇంద్రజకు రాలేదు. స్నేహితులు, కుటుంబీకుల నుంచి రోజూ పదుల సంఖ్యలో వచ్చే మెసేజ్‌లూ రాలేదు. బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు నిల్వ నుంచి రూ.50 వేలు మాయమైపోయాయి.

● నమస్కారం... మాట్లాడుతున్నది మీ విజయకుమార్. కేబీసీ కౌన్‌బనేగా కరోడ్‌పతి కొత్త స్కీమ్‌ను ప్రారంభిస్తుంది. ప్రతి 35 సెల్ నంబర్లలో పది నంబర్లను లాటరీ ద్వారా ఎంపిక చేస్తుంది. అందులో నుంచి ఒక నంబర్‌ను ఎంపిక చేస్తాం. ఆ నంబర్ గల వారికి రూ.కోటి బహుమతిగా ఇస్తాం. అందుకు ఇప్పటి నుంచే త్వరపడండి. ఆ కోటీశ్వరుడు మీరే అవ్వండి. వాట్సప్‌లు, ఫేస్‌బుక్‌ల్లో ప్రస్తుతం హల్‌చల్ చేస్తున్న వాయిస్ మెసేజ్ ఇది.

● హాయ్ గయ్స్... దిస్ ఈజ్ సిమ్రాన్. మీ ఏరియాల్లో నాలాంటి సిమ్రాన్‌లతో స్నేహం, బంధం కలుపుకోవాలను కుంటున్నారు. అయితే ఇంకెందుకు ఆలస్యం 09932354951 లేక 07719354048 నంబర్‌కు కాల్ చేయండి. యువకుల నరాలను ఉద్రేకపరుస్తున్న సందేశమిది.

పోలీసులకు చిక్కకుండా అంతరాష్ట్రాల్లో నక్కుతున్న సైబర్ నేరాగాళ్ల చేస్తున్న వికృత విన్యాసాలివి. అవగాహనతో తప్పించుకున్న వాళ్లు తప్ప మిగిలిన వారంతా బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసుకున్నవారే! చివరికి నిల్వ జీరోకు చేరుకున్నాక బోరుమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల టార్గెట్ ఫిక్స్ చేశారంటే టక్కున పడిపోతున్నారు ప్రజలు. ఈ నేరాల్లో ఇరుక్కుపోయిన వారిని పరిశీలిస్తే విద్యావంతులే అధికంగా ఉంటున్నారు. రకరకాల క్విజ్‌లు, వాట్సప్‌ల్లో అమ్మాయిల పేర్లతో ఫోన్ నంబర్లు పంపుతూ, ఫేస్‌బుక్‌ల్లో అందమైన అమ్మాయిల ఫొటోలను పోస్ట్ చేసి కుర్రకారుకు గాలం వేస్తున్నారు. ఆ సందేశాలకు స్పందిస్తే దఫదఫాలుగా సర్వస్వం కోల్పోవాల్సిందే!

### ఇలా ఫోన్ చేస్తారు

నెట్‌వర్క్ ప్రొవైడింగ్ సంస్థల నుంచి డమ్మీ సిమ్‌లు తీసుకున్న నేరగాళ్లు ఖాతాదారుల వివరాలు సంపాదిస్తున్నారు. బ్యాంకు ఖాతాల నంబర్లు, సెల్ నంబర్లు తెలుసుకుని వారికి ఫోన్లు చేస్తున్నారు. ఇంటి పేరు, అసలు పేరు చెప్పి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని చెబితే ఖాతాదారులు అదే నిజమనుకుంటున్నారు. ఏటీఎం కార్డు నంబర్, సీవీవీ నంబర్‌ను వారి నుంచి రాబట్టుకుంటున్నారు. ఆ తర్వాత డమ్మీ సిమ్‌పై ఉన్న పదహారు అంకెలను చెప్పి 121 లేక 125కు మెసేజ్ పంపమంటున్నారు. ఇలా చేయగానే ఖాతాదారులు ఉపయోగిస్తున్న సెల్‌నంబర్ డెడ్ అయి, ఈ నంబర్‌తో డమ్మీ సిమ్ యాక్టివేషన్ లోకి వస్తుంది. ఖాతాదారులు సెల్‌నంబర్లకు వెళ్లాల్సిన ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు ట్రాక్ మారి డమ్మీ సిమ్‌కు వెళ్తాయి. ఆ తర్వాత నుంచి వారి ఖాతాల్లో ఉన్న నగదును సొంత సొమ్ముల్లా నేరస్థులు వాడేసుకుంటున్నారు. రోజుకు పదుల సంఖ్యలో వచ్చే ఫోన్‌కాల్స్, వందల్లో వచ్చే మెసేజ్‌లు రాక పోయే సరికి అసలు మోసం ఆలస్యంగా తెలుసుకుంటున్నారు. ఖాతాదారులు కళ్లు తెరిచేలోపు ఖాతాల్లో ఉన్న సొమ్ములు తరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్ల అనగానే చాలా మందికి ఉత్తరాది రాష్ట్రాలు గుర్తొస్తే, తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ కనిపిస్తుంది. డమ్మీ సిమ్‌లతో అసలు సిమ్‌లకు ఎసరు పెట్టే గ్యాంగ్ మాత్రం పక్కా లోకల్. విజయవాడ, పశ్చిమగోదావరి, కడప, కర్నూల్ జిల్లాలకు చెందిన యువకులు జల్సాల కోసం ఈ నేరాలు చేస్తున్నారని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి.

### ఆపరేషన్ 'డమ్మీ'

జియో ప్రభావంతో నెట్‌వర్క్ ప్రొవైడింగ్ కంపెనీలు ఆఫర్లపై ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏ ఆఫర్ బాగా కలిసివస్తుందోనని వినియోగదారులు ఒకటికి వందసార్లు ఆలోచిస్తుంటే, కంపెనీలు ఎలాంటి ఆఫర్ ప్రకటించినా వరమే తమకు అనుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. వాటి నుంచే 'డమ్మీ' ఆపరేషన్లు మొదలుపెట్టారు. కొన్ని నెట్‌వర్క్ ప్రొవైడింగ్ కంపెనీలు వినియోగదారులను ఆకర్షించడానికి డమ్మీ సిమ్‌లు ఇస్తున్నాయి. కొద్ది రోజుల పరిమితి వరకు ఈ సిమ్‌లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ప్రతి సిమ్‌పై ఒక నంబర్ ఉంటుంది. మనం ఎంచుకుని, శాశ్వతంగా తీసుకున్న సిమ్‌పై ఇరవై అంకెల నంబర్ ఉంటుంది. డమ్మీ సిమ్‌లపై మాత్రం పద హారు అంకెల నంబర్ ఉంటుంది. 'ఈ' కేటుగాళ్లకు ఇవన్నీ కీలకంగా ఉపయోగపడుతున్నాయి.

### చాలా జాగ్రత్తగా ఉండాలి

ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో రోజులకు లెక్కలేనన్ని పోస్టింగ్‌లు వస్తాయి. వాటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలి. దీనిపై చాలా అవగాహన పెంచుకోవాలి. ఎఫ్‌బీలో ప్రతి పోస్టింగ్‌లకు స్పందించకూడదు. సైబర్ నేరగాళ్లు చాలా తెలివిగా స్టెప్‌లు వేస్తారు.


**- ఎన్.శ్రీధర్, ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణుడు**

### మూలాల్లోకి వెళ్తున్నాం

ఇప్పటికే సైబర్ నేరగాళ్లను చాలా వరకు అరెస్టు చేశాం. ఉత్తరాది రాష్ట్రాల్లో దీని మూలాలు ఉన్నాయి. చాలా వరకు సమాచారం వచ్చింది. ప్రజలు కూడా చాలా అవగాహనతో వ్యవహరించాలి. **- డీసీపీ గజరావు భూపాల్**

### నాతో జతకడతారా

ప్రస్తుతం చేతిలో పుస్తకం లేని వారు ఉన్నారేమో గానీ ఫేస్‌బుక్ లేని వారు మాత్రం లేరు. తెల్లారి లేచి కంప్యూటర్ ముందు కూర్చున్నా, ఆండ్రాయిడ్‌ను అటూ ఇటూ కదిపినా ఎక్కువ మంది చూసేది, ఫాలో అయ్యేది ఫేస్‌బుక్. దీన్ని ఒక మార్గంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నకిలీ పేరుతో ప్రొఫైల్ సృష్టించి అందమైన అమ్మాయిల ఫొటోలను పోస్ట్ చేస్తున్నారు. "మాతో జతకట్టు డానికి పెద్దపెద్ద వ్యాపారులు, ప్రముఖ డాక్టర్లు సిద్ధంగా ఉన్నారు. వారంతా మాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. వారి బిజినెస్ డీల్స్ అవసరమైనప్పుడు లైన్‌లోకి వస్తామని పోస్టింగ్‌లు పెడుతు న్నారు. తర్వాత ఆ చాటింగ్ వ్యక్తిగతంగా మారిపోతోంది. చివరికి ముక్కు, ముఖం తెలియకుండా అకౌంట్ నంబర్లు ఇచ్చుకునే స్థాయికి వెళ్లిపోతోంది. ఇలాంటి ఝలక్ అయిన ఇద్దరు వ్యాపారులు అసలు విషయం తెలుసుకుని మరోమాట మాట్లాడలేకపోయారు. పోలీసులను ఆశ్రయిస్తే పరువు పోతుందని భావించి మౌనంగా ఉండిపోయారు.



# ఏటీఎంలో చోరీకి ప్రయత్నం

- అలారం మోగడంతో పరారైన వ్యక్తి
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు
- పట్టణ సీఐ సంతోష్ కుమార్

**తాండూరు జులై 1 (జనంసాక్షి) :** ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన తాండూర్ పట్టణంలో అర్ధరాత్రి చోటుచేసు కుంది. పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన విరాళ ప్రకారం. తాండూరు పట్టణం శాంతిమాల్ థియేటర్ సమీపంలోని యాక్సిస్ బ్యాంక్ ఎటిఎంలోకి ఏటీఎంలోకి ఒక గుర్తు తెలియని దొంగ ప్రవేశించి ఏటీఎంను రాయితో పగులకొట్టి నగదు దొంగతనము చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. అయితే అటోమేటెడ్ అలారం సిస్టమ్ ద్వారా బ్యాంక్ హెడ్ ఆఫీస్‌కు సమాచారం రాగా వారు పోలీస్ కు సమాచారం అందజేశారు. వెంటనే పోలీస్ అప్రమత్తం అయి అక్కడకు వెళ్ళేసరికి దొంగతనం చేయడానికి ప్రయత్నించిన దొంగ పారిపోవడం జరిగిందన్నారు. ఈ విషయమై యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ పలయాద మంజుల భర్త షిరా ప్రసాద్, ప్రస్తుతం యాక్సిస్ బ్యాంక్ గౌతపూర్ బ్రాంచ్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై నూతనచట్టం భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 331(4), 305, 62 ప్రకారం తాండూర్ పోలీస్ స్టేషన్ లో మొదటి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు.

## అధిక లాభాలకు ఆశపడితే

# ఉన్న డబ్బులు స్వాహా

ఫరిదిలోని గుమస్తా నగర్ లో నివాసం ఉంటున్న ప్రైవేట్ ఉపాధ్యాయుడు చామకూరు ప్రవీణ్ కుమార్ మార్చి 6సాయంత్రం తన ఫోన్ కు ఇంటర్నెట్ బ్యాంకింగ్ నుండి డబ్బులు బదిలీ చేస్తుండగా అదే సమయంలో అతనికి ఒక గుర్తు తెలియని ఫోన్ నెంబర్ 8945841371 నుండి ఫోన్ రావడం జరిగింది. ఆ ఫోన్ కాల్ లిఫ్ట్ చేసి అతను మాట్లాడగా యూనియన్ బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని చెప్పి వారు మీ యొక్క కేవైసీ డీటెయిల్స్ అప్డేట్ చేయాల్సిందని ఒక లింకు పంపడం జరిగింది. లింకును ప్రవీణ్ కుమార్ ఓపెన్ చేయగా అతని యొక్క యూనియన్ బ్యాంక్ అకౌంట్ నుంచి నగదు రూపాయలు .4,06,087 డెబిట్ కావడం జరిగింది. వెంటనే సైబర్ మోసానికి గురి అయ్యినానని తెల్సుకుని సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ అయినటువంటి 1930 కు ఫోన్ చేసి అంతర్జాలంలో అతని ఫిర్యాదును నమోదు చేసుకోవడం జరిగింది. ఈ విషయమై సోమవారం తాండూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి చట్టరీత్యాతగు చర్య నిమిత్తం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బ్యాంకు అధికారులు అంటూ కేవైసీ అప్డేట్ చేయాలని ఎవరైనా ఫోన్ చేస్తే అలాంటి కాల్స్ కి స్పందించవద్దన్నారు. అధిక లాభాలు ఇస్తామని ఆశ చూపిస్తే వాటిలో మోసం ఉన్నట్టు గ్రహించాలని సూచించారు. ఫ్రీ గిఫ్టులు, లాటరీల పేరుతో వచ్చే ప్రకటనలను నమ్మొద్దన్నారు. ఓఎల్ఎక్స్ వంటి వెబ్‌సైట్‌లలో వస్తువులను అమ్మే సమయంలో ఎవరైనా వ్యక్తి క్యూఆర్ కోడ్ పంపి స్కాన్‌చేసి డబ్బు పొందండి అంటే అది మోసమేనని గుర్తించాలని తెలిపారు. గుర్తుతెలియని నెంబర్లనుండి వచ్చే ఎస్ఎంఎస్ మరియు వాట్స్‌అప్ లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోతే వెంటనే త్వరితగతిన 1930 కి ఫోన్ చేయాలి లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని, ఈ విధంగా త్వరితగతిన చేస్తే డబ్బును ఫ్రీజ్ చేయడానికి నోడల్ అధికారులకు సాధ్యమవుతుందన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో
# 8 దరఖాస్తులు




**మర్పల్లి జూలై 01 (జనంసాక్షి)** సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 8 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు. వచ్చిన ఎనిమిది దరఖాస్తుల్లో ఐదు దరఖాస్తులు రెవెన్యూ సంబంధించినవి, మూడు పంచాయితీకి సంబంధించినవి వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్, ఎంపీడీవో రాజ మల్లయ్య, సూపరెంటెంట్ కృష్ణారావు, ఎంపీఓ సుశీల్ కుమార్, ఏపీఎం. మధుకర్, ఏపీఓ అంజి రెడ్డి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ నేతాజీ విద్యా భవన్ పాఠశాలలో
# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**కొడంగల్ జులై 01(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో శ్రీ నేతాజీ విద్యా భవన్ పాఠశాలలో ఘనంగా డాక్టర్స్ డే జయంతి వేడుకలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సాయి రెడ్డి పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య విపత్తుల సమయంలో ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న వైద్యులు దైవంతో సమానమని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని, మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్ సేవలు అసమానమని ప్రశంసించారు.తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారని, బాధలనుంచి శరీరాన్ని, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.


## ఘనంగా ముకురాల అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**కడ్తాల్,తలకొండపల్లి జూలై 01 (జనంసాక్షి):** ఆమనగల్ శ్రీలక్ష్మీ గార్డెన్ లో ఉప్పల వెంకటేష్ అన్న ఆధ్వర్యంలో మోకురాల అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్,పాల్గొని అశోక్ గౌడ్,చే కేకు కట్ చేయించి పూలమాల శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజాసేవ చేసి ఉన్నత పదవులను అలంకరించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,శ్రీనివాస్ యాదవ్,జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజుబుర్ రెహ్మాన్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,జోత్తయ్య,కటికల శేఖర్ యాదవ్,వివిధ మండలం ఎంపీపీలుజడ్పీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు వహించాలి

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహా రెడ్డి



**ఎల్బీనగర్, జులై 1 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని గవర్నమెంట్ కళాశాల వెనకాల ప్రియదర్శిని కాలనీ రోడ్ నంబర్ 9 లో దొంగతనం జరిగిన పి.రాజు స్వాతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంట్లోనే ఉంటూ ఒకరోజు తమ బంధువు చనిపోయాడని అంత్యక్రియలకు వెళ్లి వచ్చేసరికి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ఎవరైనా తమ ఊర్లకు, ఏదైనా పనిమీద బయటికి వెళు తున్నారంటే మీ పక్కింటి వారికి సమాచారం ఇచ్చి కొంచెం మా ఇంటి వైపు చూస్తూ ఉండండి అని తెలియజేసి వెళ్ళండి అని సూచించారు.. ప్రతి ఒక్కరూ ఇంట్లో సీ.సీ కెమెరాలు అమర్చడం ఎంతో ముఖ్యమని అన్నారు. అదేవిధంగా పోలీసు వారు నైట్ టైం లో తమ కాలనీలలో పెట్రోలింగ్ నిర్వహించకపోతే స్థానిక పోలీస్ స్టేషన్లోకి వెళ్లి మా కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించండని ఫిర్యాదు చేయండి అని అన్నారు. జరిగిన దొంగతనంలో దాదాపు 36 తులాల బంగారం, 15 తులాల సిల్వర్ ఆభరణాలు దొంగిలించడం చాలా బాధాకరమంటూ పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని దొంగలను తొందరగా పట్టుకునే ప్రయత్నం చేసి వారి వస్తువులను అప్పగించే విధంగా చేయాలని పోలీసులు అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మధుసూధన్ రెడ్డి,లింగ స్వామి,సత్తి రెడ్డి,సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు,కొండల్ రెడ్డి,ఏ.సందీప్ నాయకులు శ్రీధర్ గౌడ్, కడారి యాదగిరి,సాయి యాదవ్, పారంద సాయి తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు జన్మనిస్తే....వైద్యులు పునర్జన్మ ఇస్తారు

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ జులై 1 (జనం సాక్షి)** తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అందరికీ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కనిపించని దైవాన్ని పూజిస్తాము. కనిపించే దైవంగా డాక్టర్లను భావిస్తామని, నిత్యం రకరకాల అనారోగ్యాలు, యాక్సిడెంట్లతో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చే వేలాది పేషెంట్ల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా డాక్టర్లు పని చేస్తారు. పగలు, రాత్రి ప్రజా సేవకే తమ జీవితాన్ని అంకితం చేస్తారు, తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని మరియు తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్‌కు, వారికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు.. పేరు పేరునా మరోసారి అభినందిస్తున్నానని అన్నారు మరియు ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు మంజూరు చేయాలని మరియు సంబంధిత శాఖలో డాక్టర్లను నియమించాలని ,స్కానింగ్ సెంటర్ మరియు డయాలసిస్ యూనిట్లను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరెంటెంట్ హరిప్రియ, ఆర్ఎంఓ కృష్ణ , మరియు వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు రఘురాం నేత, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి, రమేష్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**కొడంగల్ జులై 01(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హై స్కూల్లో ఘనంగా డాక్టర్స్ డే జయంతి వేడుకలు ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్య విపత్తుల సమయంలో ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న వైద్యులు దైవంతో సమానమని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని, మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్ సేవలు అసమానమని ప్రశంసించారు.తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారని, బాధలనుంచి శరీరాన్ని, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లని కొనియాడారు.కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సంతోష , ఉపాధ్యాయుల బృందం.అరుణ, సంగీత, అరుణ జ్యోతి, నాజియా, ఫాతిమా, గౌసియా, మిరాజ్ బేగం, శకుంతల, నాగేంద్రమ్మ, మహేందర్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఒక్కరోజు అంతరాయం

- పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడాలి
- మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి



**తాండూరు జులై 1(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలో నేడు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని విలియమూన్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ మేయిన్ పైపులైన్‌కు మరమ్మత్తులు చేపడుతున్నారని తెలిపారు. ఈ కారణంగా మంగళ వారం ఒక్కరోజు మున్సిపల్ ఫరిదిలో మిషనర్ భగీరథ తాగునీటి సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు తాగునీటికి పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# చేవెళ్ళలో పదవీ బాధ్యతలు చేపట్టిన సిఐలు

- బాధ్యతలు చేపట్టిన చేవెళ్ళ నూతన సీఐ భూపాల్ శ్రీధర్...
- చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ డిటెక్టివ్ సిఐగా రమేష్ నాయుడు.

**చేవెళ్ల, జూలై 01(జనంసాక్షి) :** చేవెళ్ల నూతన సీఐగా భూపాల్ శ్రీధర్ సోమవారం ఛార్జ్ తీసుకున్నారు. ఇదివరకు చేవెళ్లలో సీఐగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డి ఐటీ కాదిడారు బదిలీపై వెళ్లారు. చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ డిటెక్టివ్ సిఐగా జి రమేష్ నాయుడు ఛార్జ్ తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం చేవెళ్ళ సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండదన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. గుట్కా పేకాట, మైనింగ్, ఇసుక అక్రమ రవాణా సంబంధించి ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. చేవెళ్ళలో ప్రశాంతమైన వాతావరణానికి భంగం వాటిల్లకుండా భాద్యతగా విధులు నిర్వహిస్తమన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సీఐలకు ఇన్స్పెక్టర్లకు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. బదిలీపై వెళ్లిన లక్ష్మారెడ్డి కి వీడ్కోలు పలికారు. అనంతరం సిఐలు చేవెళ్ళ ఏసీపీ జి కిషన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎల్ఓసి నిరుపేదలకు వరం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 1(జనంసాక్షి) :** ఎల్ ఓసితో నిరుపేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే బుయ్యని మనో హర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన ఎ.ప్రవీణ్ చారికి రూ 80వేల విలువగల ఎల్ఓసిని స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ఓసి ద్వారా నిరుపేల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం : ఎంపీపీ ఎల్లు భాయి :

**శామీర్ పేట్ (జనంసాక్షి ):** హరితా హారంలో భాగంగా సోమవారం రోజు ఎంపిపి దాసరి ఎల్లుబాయి, ఎంపీడీఓ మమత భాయి,అలియా బాద్, లాల్ గడీ మలక్ పేట్ లో మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు కోడూరి అశోక్,ఆల ఇందిరా రాజిరెడి , పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీ నివాస్ రెడ్డి, బాబు, కల్పనా, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జన్యు సవరణలో భారత శాస్త్రవేత్తల కీలక పురోగతి జన్యు వ్యాధుల చికిత్సకు ఆశాజనకం

హైదరాబాద్ (జనంసాక్షి) : భారత శాస్త్రవేత్తలు జన్యు సవరణ రంగంలో చేసిన ఒక ముఖ్యమైన పురోగతి, జన్యు వ్యాధులకు కొత్త చికిత్సలను అందించే మార్గాన్ని సమకూర్చగలదు. న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ - ఇన్స్టిట్యూట్ ఆఫ్ జినోమిక్స్ అండ్ ఇంటగ్రేటివ్ బయాలజీ (సిఎస్ఐఆర్-ఐజీఐబి) మరియు హైదరాబాద్‌లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) పరిశోధకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతలకంటే మరింత ఆధునిక, ఖచ్చితమైన మరియు సమర్థవంతమైన జన్యు సవరణ సాధనాన్ని అభివృద్ధి చేసి, పరీక్షించారు. సిఎస్ఐఆర్-ఐజీఐబిలోని డాక్టర్ దేబోజ్యోతి చక్రవర్తి నేతృత్వంలోని బృందం 'CRISPR' జన్యు పరిష్కరణ వ్యవస్థలో ఉపయోగించే 'Cas9' ప్రోటీన్ ను మెరుగుపరచడంపై దృష్టి సారించింది. వారు 'ఫ్రాన్సిసెల్లా నోవిసిడా' అనే బ్యాక్టీరియా నుండి ఒక Cas9 ప్రోటీన్ ను మెరుగుపరచి, 'EnFnCas9' అనే మరింత ఖచ్చితమైన, సమర్థవంతమైన వేరియంటును పొందారు. మెరుగుపరచబడిన ఈ



ఆధునిక సాధనం జన్యు వ్యాధుల నిర్ధారణ, సంభవనీయమైన చికిత్స చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు నమ్ముతున్నారు. డాక్టర్ ఇందుమతి మారియప్పన్ నేతృత్వంలోని ఎల్విపిఇఐ పరిశోధకులు ఈ కొత్త సాధనాన్ని చిన్న వయసులోనే తీవ్రమైన దృష్టిలోపానికి దారితీసే 'లెబెర్స్ కాంజినీటల్ అమౌరోసిస్ టైప్ 2' అనే అరుదైన, జన్యుపర కంటివ్యాధి ఉన్న రోగి నుండి తీసుకున్న కణాలలో పరీక్షించారు. ఈ వ్యాధి కంటిలో సాధారణ ప్రోటీన్ ఉత్పత్తికి అంతరాయం కలిగించే ఒకే ఒక జన్యు పరివర్తనం కారణంగా వస్తుంది. ఎల్విపిఇఐ బృందం రోగి చర్మ కణాలను తీసుకొని, అదే జన్యు పరివర్తనాన్ని కలిగి ఉన్న స్టెమ్ సెల్స్‌గా వాటిని పునర్వ్యవస్థీకరించారు. తరువాత వారు ఈ స్టెమ్ సెల్స్ లో పరివర్తనాన్ని సరిచేసేందుకు EnFnCas9 సాధనాన్ని ఉపయోగించారు. సరిచేసిన కణాలు పరివర్తనం విజయవంతంగా పరిష్కరించబడిందని నిరూపిస్తూ, మళ్లీ సాధారణ ప్రోటీన్ ఉత్పత్తి చేయగలిగాయి. జన్యువులో మరెక్కడా ఎలాంటి అవాంఛిత మార్పులు లేకుండా, స్టెమ్ సెల్ లైన్లలో రెండిటికి పరివర్తన సవరణ 100% ఉన్నదని గుర్తిస్తూ డాక్టర్ మారియప్పన్ ఈ ఫలితాల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ పురోగతి జన్యు వ్యాధుల చికిత్సకు జన్యు పరిష్కారణ ఒక విశ్వసనీయ చికిత్సగా ఉపయోగించడానికి మరింత దగ్గరగా తీసుకువస్తోంది. "నేచర్ కమ్యూనికేషన్స్"లో ప్రచురించబడిన ఈ అధ్యయనం ఈ అధునాతన జన్యు సవరణ పద్ధతుల కారణంగా జన్యు సమస్యలున్న రోగులకు నూతన చికిత్సలను రూపొందించడంలో ఒక ఆశాజనకమైన సోపానాన్ని సూచిస్తున్నది.

## పెట్టుబడి సన్న చిన్న కారు రైతులకే

### కె రాజిరెడ్డి సర్పంచుల సంగం దోమ మాజి అధ్యక్షులు



దోమ జులై 1(జనంసాక్షి) : పెట్టుబడి సహాయం చిన్నసన్న కారు రైతులకు వర్తింప జేసీ పెద్ద రైతులకు ఎరువులు విత్తనాల పంపిణీ తదితర పరికరాల పై రాయితీలు కల్పిస్తే బాగుంటుందేమో నని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం దోమ మండల కేంద్రం రైతు వేదికలో రైతు బరోసా ఆర్థిక సహాయం సీలింగ్ పై జరిగిన రైతుల అభిప్రాయ సేకరణలో మాట్లాడారు ప్రతి సీజన్లో సాగు భూమిని పరిశీలించి సహాయం అందించడం సాధ్యమయ్యేపని కాదన్నారు. ప్రభుత్వాలు మారిన రైతు కు అందే సాగు సహాయాన్ని విత్తే సమయంకు అందిన్చాలని కోరారు ఈ వేదిక రైతు భరోసా పతకానికి సీలింగ్ కోసం ఏర్పాటు చేసినందున ఎవరికివ్వలి ఎవరికివొద్దు అనే అంశాలపై ప్రభుత్వం చూసుకుంటుంది అన్నారు. పెంచిన బరోసా వెంటనే అమలు చేసి పది పదిహేను రోజుల్లో పంపిణీ చేయాలని ఒక కుటుంబంలో నలుగురు పేర్ల మీద భూములు ఉన్న వ్యవసాయం చేస్తే సాగు చేసిన వారికి అన్నీ రకాల సహాయం అందించాలని కోరారు నాబార్డ్ నామ్స్ స్వామి నాథన్ కమిషన్ సూచనల ప్రకారం రైతులకు వ్యవసాయ రుణాలు సేవలు సూచనలు అందడం లేదన్నారు మండలం లో ఫిజికల్ ఏరియా జియోగ్రాఫికల్ ప్రకారం 43 వేల ఏకరాల భూమి ఉంటే వ్యవసాయ శాఖ రికార్డుల్లో 33 వేల ఏకరాలు సాగులో ఉన్నట్లు చెపుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వరప్ప, వైస్ ఎం పి పి మల్లేశం , చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,యాదవ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీఫామ్‌పై గెలిచిన వాళ్లకే మంత్రి పదవి నినాదాన్ని స్వాగతిస్తున్నాం

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు



మహేశ్వరం, జూలై 1 (జనంసాక్షి) : కాంగ్రెస్ బీఫామ్‌పై గెలిచిన వాళ్లకే మంత్రి పదవులు దక్కుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బి ఫాంపై గెలిచిన వారికే పదవులు అనే నినాదాన్ని స్వాగతిస్తూనే పార్టీ కోసం గత 20, 30, సంవత్సరాలుగా పనిచేసిన వారికి వివిధ కార్పొరేషన్లు అదే విధంగా ఇతర నామినేటెడ్ పోస్టులలో నియామకం చేయాలని కోరారు. పార్టీ క్లిష్ట సమయంలో ఉన్న సమయంలో గత 20 30 సంవత్సరాల నుండి తమ భుజాలపై పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తలను కూడా పరిగణలలోకి తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పదంలో పరుగులు పెడుతుందని మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు అందుకునే రోజులు ముందున్నాయని గత ప్రభుత్వంలా కాకుండా ప్రజా ప్రభుత్వంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చాలామంది పార్టీలు మారిన వారికి పదవులు ఇచ్చే సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని, గోడమీది పిల్లులను పార్టీలు మారే వారిని పదవులకు దూరం పెట్టాలని అదే విధంగా సీనియర్ కార్యకర్తలను కూడా గుర్తుంచుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

### ప్రజావాణికి వెల్లువెత్తిన విజ్ఞప్తులు



హైదరాబాద్ (జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అందుకు ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజ్ఞప్తులను అందించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఆయా అధికారులకు పరిష్కారానికై సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 16 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికై పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో 53 విన్నపాలు రాగా అందులో సి.ఎం.ఓ.హెచ్ సెక్షన్ 3, టౌన్ ప్లానింగ్ 21, ఇంజనీరింగ్ 9, ఎస్టేట్ 3, ట్యాక్స్ సెక్షన్ 9, టౌన్ ప్లానింగ్ 21, లేబర్ వెల్ఫేర్ సెక్షన్ 2, ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్ 1, అడ్మిన్ 1, ఎల్.ఏ.ఓ సెక్షన్ 2, అడ్వర్టైజ్మెంట్ 1, స్పోర్ట్స్ 1 విన్నపాలు వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 97 అర్జీలు వచ్చాయి. చార్మినార్ జోన్‌లో 5 రాగా, సికింద్రాబాద్ జోన్‌లో 12, కూకట్‌పల్లి జోన్‌లో 37, శేరిలింగంపల్లి జోన్ 33, ఖైరతాబాద్ జోన్ 8, ఎల్బీనగర్ జోన్‌లో 2 విజ్ఞప్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె. శ్రీ వాత్సవ, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, సునంద రాణి, సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, సిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజీ డా. రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, టాక్స్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సిఈ కె.ఎస్ రెడ్డి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ

### ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

కేశంపేట, జులై 1 (జనంసాక్షి) : మండలంలోని పలు గ్రామాలకు షాద్‌నగర్ డిపో నుండి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించడంతో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిస కరుణాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం, నాయకులు రాజేందర్ రెడ్డి, రమేష్, దర్శన్, భాస్కర్ తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. వివిధ కారణాల చేత ఆగిపోయిన బస్సు సర్వీసులు ఎమ్మెల్యే చొరవతో సోమవారం నుండి ఆయా గ్రామాలకు రావడం జరిగిందన్నారు. షాద్ నగర్ నుండి కొత్తపేట్ , చౌలపల్లి , కొండారెడ్డిపల్లి, లింగం ధన గ్రామాలకు బస్సులు పునరుద్ధరించడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే స్పందించి బస్సు సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు , విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ధన్వంతరి వైద్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



కుత్బుల్లాపూర్ జూలై 1 (జనంసాక్షి) : వైద్యుల దినోత్సవాన్ని (డాక్టర్స్ డే) ను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్ట లోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కార్పొరేటర్ చేతుల మీదుగా కేక్ కట్ చేపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. వైద్యులను దేవునితో సమానంగా చూడడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి డాక్టర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు. విష్ణువర్ధన్. రవికుమార్. రాము. శోభన్ బాబు. శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## డాక్టర్లని సన్మానించిన మున్సిపల్ చైర్మెన్ సుష్మారెడ్డి



శంషాబాద్ (జనంసాక్షి) : డాక్టర్స్ డే సందర్భంగా శంషాబాద్ మండల పరిధి నర్కుడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి డాక్టర్ దివ్యని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. అనంతరం డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పురుగుల మందుతాగి బాలుడు ఆత్మహత్య



కొడంగల్ జులై 01 (జనంసాక్షి): కొడంగల్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామానికి చెందిన వడ్ల వెంకటేష్ (16) తండ్రి పేరు పెద్ద భీములు, శుద్ధకట్టు అనే వ్యాధితో బాధపడుతూ గత ఆరు నెలల నుండి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఉండేవాడు. అయినా ఆ బాలునికి మూత్ర నాళం మంట భరించలేక గుర్తుతెలియని పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఉదయం 8:40 గంటలకు మరణించినాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఈ రోజు కొత్త చట్టాల ప్రకారం క్రైమ్ నెంబర్ 123/24 అండర్ సెక్షన్ 194 బిఎన్ఎస్ ఎస్ ప్రకారంకొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి గారి ఆదేశానుసారం శివరాం గౌడ్ హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.రఘునాథ స్వామి
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 01 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాక అధికారి డా టి.రఘునాథ్ స్వామి ఆద్వర్యంలో ఈసిఐఎల్ లోని స్వాగత్ గ్రాండ్ హెూటల్‌లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగానిర్వహించారు. వేడుకలలో జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ,పల్లె దవాఖాన వైద్యాధికారులతో నిర్వహించారు. ముందుగావైద్య సిబ్బంది, వైద్యాధికారులను పుష్పగుచ్ఛం అందజేసి, శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.రఘునాథ స్వామి మాట్లాడుతూ.. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళి పై విరుచుకు పడ్డప్పుడు డాక్టర్లు చేసిన సేవలు విస్మరించలేనివి అని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో చాలామంది వైద్యులు కరోనా బారినపడి విషయాన్ని గుర్తుచేశారు. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలి అని తెలిపారు. రోగులు సైతం, వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి అని, అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలి అన్నారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసుపత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు విన్నవించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన వైద్యాధికారి కి ప్రతి ఒక్కరూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# వైద్యులు సేవలు వెలకట్టలేనివి

## సైన్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో చైర్మన్ చంద్రారెడ్డి

**కీసర, జులై 01 (జనంసాక్షి) :** కరోనా కష్టకాలంలో వైద్యులు ప్రజలకు విశేష సేవలు అందించారని చైర్మన్ చంద్రారెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారందరికీ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ ఎల్ నగర్‌లో సైన్ హాస్పిటల్ చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు. తదనంతరం హాస్పిటల్ స్థాపించిన ఎండి కీ శుభాకాంక్షలు తెలుపుతూ, అందుబాటు ధరలో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ట్రినిటీ హాస్పిటల్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**కీసర (జనంసాక్షి) :** వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని బ్రతికించే ఓ మహా శక్తిగా, అన్నివేళలా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు అని ట్రినిటీ హాస్పిటల్ డాక్టర్లు ఎస్‌డిఎస్ రాజు, ప్రగతిలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ట్రినిటీ హాస్పిటల్ డాక్టర్లు ఎస్ డి ఎస్ రాజు, ప్రగతిలను హాస్పిటల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. వైద్య సేవలో ఉన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం సిబ్బంది శాలువతో డాక్టర్లను ఘనంగా సన్మానించారు.







# నిమ్స్ ఆస్పత్రిలో అందుబాటులోకి వయోజన వ్యాక్సినేషన్ క్లినిక్

## డైరెక్టర్ నగరి బీరప్పతో కలిసి ప్రారంభించిన జనరల్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ నవల్ చంద్ర



**ఖైరతాబాద్, జులై 01 (జనంసాక్షి) :** పంజాగుట్ట నిమ్స్‌లో ఆస్పత్రిలో వయోజన వ్యాక్సినేషన్ క్లినిక్ అందుబాటులోకి వచ్చింది. జాతీయ వైద్యుల దినో త్సవం సందర్భంగా జనరల్ మెడిసిన్ డిపార్ట్‌మెం ట్ హెచ్‌వోడీ నవల్ చంద్ర, డైరెక్టర్ నగరి బీరప్పతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ క్లినిక్ ద్వారా అంటు వ్యా ధులను నివారించడంలో ఇమ్యునైజేషన్ ప్రాముఖ్యతను తెలుసుకునేందుకు అవకాశం ఉం టుందన్నారు. ప్రతీ ఒక్కరికి అవసరమైన టీకాలను అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. రోగనిరోధక వ్యవస్థ మార్పులు, అనారోగ్య భారిన పడిన వారికి ఉపశమనం కల్పించేందుకు ఈ టీకాల ను వినియోగించుకోవచ్చని అన్నారు. దీర్ఘకాలికం గా రోగాలతో పోరాడుతున్న వారు వ్యాధులు న యం కాకపోవడంతో ఏటా 25 లక్షలకు పైగా మృ త్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు చెబుతున్నాయని తెలి పారు. ఈ క్లినిక్ సాయంతో వేగంగా అంటు వ్యా ధులను గుర్తించి టీకా సాయంతో పూర్తిగా నయం చేయడంతో పాటు ఆరోగ్య రక్షణ కోసం సూచనలు చేసేందుకు అవకాశం ఉంటందన్నారు. వయోజన వ్యాక్సినేషన్ క్లినిక్ సేవలు సోమవారం నుండి శని వారం వరకు ప్రతీ రోజు ఉ.9 నుంచి మ. 1 గంట వరకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ సూపర్డెంట్ నిమ్మ సత్యనారా యణ, డీన్ లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతి వీరు, జనరల్ మెడిసిన్ సీనియర్ ప్రొఫెసర్ సత్యనారాయణ రాజు, డాక్టర్ సుబ్బలక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

